విద్యార్థికి పట్టా అందజేస్తున్న అతిథులు

## ట్రినిటీలో గ్రాడ్యుయేషన్ డే..

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 27 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం పట్టుభద్రుల దినోత్సవం (గ్రాడ్యుయేషన్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, జేఎన్‌టీయూ కళాశాల (జగిత్యాల) ఇంజినీరింగ్ హెచ్‌వోడీ ఆచార్య సతీశ్, ఎస్సార్ యూనివర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ పుస్ల సమ్మయ్య హాజరయ్యారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్, ఈవో సురేశ్, రాజి రెడ్డి, డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, స్వాతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## కాపులపల్లిలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 27 : కాపులపల్లిలో మంగళవారం గ్రామదేవతలు, బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ గోపు కవిత శ్రీనివాస్, గ్రామ ప్రముఖుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. వారిని ఉత్సవాల నిర్వాహకులు సన్మానించారు.

## జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 27 : జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బుధవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి డీ మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగాలు, సెమినార్లు, ప్రముఖ శాస్త్రవేత్తలతో చర్చ, వ్యాసరచన, క్విజ్ పోటీలు, ఒరిగామి, పోస్టర్ తయారీ , సైన్స్ మేళా, సైన్స్ పుస్తకాల ప్రదర్శనలు, ఆయా పాఠశాలల వనరులు, ఇతర సైన్స్, సృజనాత్మక కృత్యాలు చేయాలని డీఈవో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
NAME CHANGE
★Polu Sharada Vani, D/o. Polu Shankaraiah (Before Marriage) changed my name as Swargam Vani W/o Swargam Naresh (after marriage) Huzurabad Dist, Karimnagar T.S. Hence forth I shall be called as Swargam Vani W/o Swargam Naresh All purpose.
NTK-317481
CHANGE OF NAME
★I, VANGA SHEKHAR, R/o. H.No. 5-10, Mogilipet, Mallapur, Jagityal District-505 331, TS. Changed My Name as VANGA RAJASHEKAR S/o. Vanga Laxmi Rajam.
NT-311630
★I, MOHAMMED ABDUL RAHAMAN, R/o. 7-2-1014, Mankammathota, Karimnagar, TS, have Changed My Name as MOHAMMED ABDUL RAHMAN, S/o. Mohd Abdul Raoof.
NT-311630
★I, CHALLA BHAGYAVVA, W/o. Challa Balreddy, R/o. 3-84/39, Bandankal, Rajanna Sircilla, TS, have Changed My Name as CHALLA BHAGYALAXMI, W/o. Challa Balreddy.
NT-311630
★I, MOHAMMED ALI (Also Known as) MOHAMMED ALI ABDUL, R/o. 5-6-247/1, Sutharipet, Jagityal, TS. I have Changed My Name as MOHAMMED MOHAMMED ALI S/o. Mohammed Abdul Ali.
NT-311630
★I, KOYA SUMA, D/o. Koya Laxman, R/o. 1-49, Nagulapeta, Korutla, Jagityal, TS. I have Changed after Marriage My Name as DATURKA SUMASRI, W/o. Daturka Nagaraju.
NT-311630
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# నేరస్తులకు శిక్షపడేలా కృషి చేయాలి

- రామగుండం సీపీ ఎం శ్రీనివాసులు

పోలీసు వాహనాన్ని పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాసులు

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 27: ప్రతి కేసులో సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్తులకు శిక్షలా అధికారులు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఐజీ ఎం శ్రీనివాసులు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పోలీసు ఉన్నతాధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. నేర ఛేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరగా విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయాలని సూచించారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు సంబంధించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకొని నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలు చేయాలని సూచించారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పీడీఎస్ రైస్, ఐడీ లిక్కర్, గంజాయి, ఇతర నేరాలు చేసే వారిపై దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం పోలీస్టేషన్‌లో కోర్టు డ్యూటీ ఆఫీసర్స్‌తో సమావేశమై, ట్రయల్ నడిచే సమయంలో నిందితులకు శిక్షపడేలా పోలీసు అధికారులు సాక్షులను మోటివేట్ చేయాలన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకొని మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘాతో ప్రభావిత గ్రామాలను సందర్శించాలన్నారు. ఇక్కడ పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు చేతన, సుధీర్ కేకన్, ఏసీపీలు ఎం రమేశ్, జీ కృష్ణ, ఆర్ ప్రకాశ్, ఏ వెంకటేశ్వర్లు, రవికుమార్, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ ఎస్‌వీ రాఘవేంద్రరావు, సీసీఎస్ ఏసీపీ భోజరాజు, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు ఉన్నారు.

**పోలీసు వాహనాల తనిఖీ**

కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వాహనాలను సీపీ ఎం శ్రీనివాసులు కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో సోమవారం తనిఖీ చేశారు. వాహనాల పనితీరు, నిర్వహణను పరిశీలించి మాట్లాడారు. వాహనాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. తనిఖీతో సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు తెలిపారు. ఇక్కడ ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, ఎంటీవోలు మధు, శ్రీనివాస్ ఉన్నారు.

## పొత్కపల్లి విండో చైర్మన్, వైఎస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

ఓదెల, ఫిబ్రవరి 27: పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుడి ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. చైర్మన్‌గా ఆళ్ల సుమన్‌రెడ్డి(పొత్కపల్లి), వైస్ చైర్మన్‌గా తాళ్లపెల్లి సదయ్య(కనగర్తి)ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డీసీవో శ్రీమాల వెల్లడించారు.

## హుండీల లెక్కింపు

ఓదెల, ఫిబ్రవరి 27: కొలనూర్ సమ్మక్క-సారలమ్మ జాతర హుండీలను మంగళవారం జీపీ ఆవరణలో లెక్కించారు. ఓదెల మల్లికార్జునస్వామి ఆలయ ఈవో సదయ్య జాతరకు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. హుండీ ద్వారా రూ. 7,78,476 వచ్చినట్లు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర సేవా సమితి మహిళా సంఘం ఉశన్నపల్లె భక్తులు హుండీల డబ్బులను లెక్కించారు. జాతర చైర్మన్ దేవిడి శ్యాంరెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

మంథని, ఫిబ్రవరి 27: స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం గోదావరిలో స్వామి వారి ఉత్సవ విగ్రహానికి భక్తులు చక్రస్నానం చేయించారు. ఆలయంలోని స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. ఆలయ ఆవరణలోని ఉప ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి శరణుగోషతో ఆలయం మార్మోగింది. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామి వారి ఉత్సవాన్ని పట్టణ పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. రాత్రి ప్రత్యేక భజనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, సభ్యులు ఎంఎస్.రెడ్డి, రాజలింగు, కంది కృష్ణారెడ్డి, కొంతం రమేష్, పూజారులు నాగేశ్వర్‌శర్మ, భద్రయ్యస్వామి,

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ బోధకుడు భరతుల శవణ్

మాట్లాడుతున్న యోగా శిక్షకుడు

మంథని, ఫిబ్రవరి 27: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ బోధకుడు శ్రవణ్ భరతుల అన్నారు. న్యూయార్క్ నుంచి శ్రవణ్ మంథనిలోని శ్రీజానకిరామ కల్యాణ వేదికలో సుదర్శన క్రియ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆధునిక యోగా ప్రక్రియల్లో సుదదర్శన క్రియ ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు . ప్రస్తుతం మానవుడి జీవితం ఒక యంత్రంలా మారిపోయిందన్నారు. మనుషులతో కాకుండా స్మార్ట్ ఫోన్, స్మార్ట్ లైఫ్‌తోనే 95 శాతం మంది గడుపుతున్నారన్నారు. దీంతో ప్రశాంతతను కోల్పోతున్నారని పేర్కొన్నారు. సుదర్శన క్రియతో ఉల్లాసం, ఉత్సాహం, జ్ఞాపకశక్తి, ఆలోచన శక్తి పెంచుతుందన్నారు. సుదర్శన క్రియ చేసే విధానాన్ని నేర్పించారు. కార్యక్రమంలో దుద్దిళ్ల గణపతి పాల్గొన్నారు.

## జీడీకే ఓసీపీ-5ని సందర్శించిన జీఎం సేఫ్టీ

గోదావరిఖని, ఫిబ్రవరి 27: రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్ జీడీకే ఓసీపీ-5ని మంగళవారం సందర్శించారు. గనిలో తీసుకుంటున్న భద్రతా చర్యలను పరిశీలించారు. రక్షణకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రక్షణ సూత్రాలను తప్పకుండా పాటించాలన్నారు. ఇక్కడ పీవో చంద్రశేఖర్, ఇంజినీర్ వెంకట్‌రావు, పీఎం రామస్వామి, మేనేజర్ అనిల్ గాబలే, సేఫ్టీ ఆఫీసర్ పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పరామర్శ

మంథని, ఫిబ్రవరి 27: మంథనిలోని పోచమ్మవాడకు చెందిన బోనగిరి వైష్ణవిని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. శాలిని అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతుండగా ఆమెను మధూకర్ పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కమాన్‌పూర్ : నంబర్లు వేస్తున్న అధ్యాపకులు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 27 : జిల్లాలో ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని నోడల్ అధికారి కల్పన మంగళవారం తెలిపారు. ఈనెల 28 నుంచి మార్చి 16 వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో మొత్తం 11,104 మంది విద్యార్థులు పరీక్షలకు కానున్నారని పేర్కొన్నారు. ఇందులో ఫస్టియర్‌లో 5213, సెకండియర్‌లో 5891 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 24 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రశ్నాపత్రాలు తెరిచే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు అమర్చుతున్నామని తెలిపారు. విద్యార్థులు సులభంగా కేంద్రాలకు చేరుకోవడానికి సెంటర్ లొకేషన్ యాప్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. ప్రైవేట్ యాజమాన్యాలు హాల్ టికెట్లను ఇవ్వకుంటే ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు.

జూలపల్లి, ఫిబ్రవరి 27 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఎస్ సుధార్, డీవో రాజేందర్ తెలిపారు. జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దాపూర్‌లోని ఆదర్శ పాఠశాల, తేలుకుంటలోని కేజీబీవీ పాఠశాల నుంచి మొత్తం 750 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఫస్టియర్‌లో 340, సెకండియర్‌లో 310 మంది విద్యార్థులకు 16 గదులు ఏర్పాటు చేశారు. 16 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

ధర్మారం.ఫిబ్రవరి27: ధర్మారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీఎస్‌లుగా ఎం.కరుణాకర్, సీఎస్ మన్నె దీన, డీవోలుగా అశోక్‌రెడ్డి, ఎ.వెంకటేశం వ్యవహరించనున్నారు.

మంథని, ఫిబ్రవరి 27: మంథనిలో ప్రభుత్వ బాలికలు, బాలుర కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఫస్టియర్ మొదటి భాష పరీక్షలకు బాలికల కళాశాలలో 201 మంది, బాలుర కళాశాలలో 176 మంది విద్యార్థులు హాజరు కానున్నారని బాలికల కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ సయ్యద్ సలీం తెలిపారు.

కమాన్‌పూర్, ఫిబ్రవరి 27: గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఎస్ రమేశ్ తెలిపారు. ఫస్టియర్‌లో 92 మంది, సెకండియర్‌లో 60 మంది, ప్రైవేట్ విద్యార్థులు 9 మంది హాజరు కానున్నట్లు తెలిపారు.

## జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 27: రెండు నెలల వ్యవధిలో భార్యభర్తలిద్దరూ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రామగుండంలో జరిగింది. గత డిసెంబర్ 24న భార్య దండుగుల ధనుశ్రీ కుటుంబ కలహాలతో ఉరేసుకొని మృతి చెందగా, తాజాగా భర్త రాకేశ్ (23) జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. రామగుండం ఎస్ఐ కందునూరి సతీశ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రామగుండం భరత్‌నగర్‌కు చెందిన రాకేశ్ స్థానిక రైల్వేస్టేషన్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా వెల్డర్ పని చేస్తున్నాడు. భార్య మృతి కేసులో జైలుకు వెళ్లి 15 రోజుల క్రితం బయటకు వచ్చాడు. అదే కాలనీలోని తన సోదరి ఇంట్లో ఉంటున్నాడు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాలేదు. దీంతో రాకేశ్ బావ సురేశ్ అదే కాలనీలో మృతుని ఇంటికి వెళ్లగా చీరతో రేకుల షెడ్‌కు ఉరేసుకొని కనిపించాడు. వెంటనే 108కు సమాచారం అందించి ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ చనిపోయాడు. భార్య చనిపోవడం, ఉన్న కొడుకు అందుబాటులో లేకపోవడంతో మనస్తాపానికి గురైన రాకేశ్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి పోశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

**అనుమానాస్పద స్థితిలో సింగరేణి కార్మికుడు మృతి**

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 27: పట్టణంలోని మారుతీ నగర్‌లో సింగరేణి కార్మికుడు పూరెల్ల సాగర్(37) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికులు, గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక గంగానగర్ మిలినీయం క్వార్టర్స్‌లో ఉంటున్న మృతుడు సాగర్ సింగరేణిలోని వన్ ఇంక్లయిన్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కొంత కాలంగా భార్యభర్తల మధ్య కుటుంబ కలహాలు రావడంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో అనారోగ్యం బారిన పడి ఈ నెల 22 నుంచి సింగరేణి దవాఖానలో చికిత్సపొందుతున్నాడు. మంగళవారం అనుమానాస్పద స్థితిలో మురికి కాలువలో మృతదేహం లభ్యమైంది. సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు మృతిపై విచారణ చేపట్టారు.

**చికిత్స పొందుతూ ఒకరి మృతి**

ధర్మారం,ఫిబ్రవరి27: బొట్లవనపర్తికి చెందిన తూడి శంకర్ (43) చికిత్స పొందుతూ చనిపోయాడని ఎస్ఐ టీ సత్యనారాయణ తెలిపారు. శంకర్ మద్యం మత్తులో ఈ నెల 23న గ్రామ శివారులోని తన పొలం వద్ద పురుగుల మందుతాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## స్పోర్ట్స్ స్కూళ్లలో ప్రవేశాలకు ఆహ్వానం

పెద్దపల్లి, ఫిబ్రవరి 27 : రాష్ట్రంలోని స్పోర్ట్స్ పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు గిరిజన బాల, బాలికలనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పీ నతానియల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ అకాడమీ బోయిన్‌పల్లి హైదరాబాద్, మోడల్ స్పోర్ట్స్ (బాలుర) పాఠశాల ఆదిలాబాద్ జిల్లా, కిన్నెరసాని (బాలుర) పాఠశాల (బీడీ కొత్తగూడెం జిల్లా), ఉట్నూర్(బాలుర) పాఠశాల ఆదిలాబాద్ జిల్లా, కొత్తగూడ (బాలుర) పాఠశాల మహబూబాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ (బాలికలు) పాఠశాల కేబీ ఆసిఫాబాద్ జిల్లా, కాచనపల్లి (బాలికలు) పాఠశాల బీడీ కొత్తగూడెం జిల్లా పాఠశాలల్లో 2024-25కు గాను 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల వయస్సు 2024 ఆగస్టు 31 నాటికి 9 నుంచి 11 ఏళ్ల లోపు ఉండాలన్నారు. తమ దరఖాస్తులను కరీంనగర్ జిల్లా అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుఢ్య పరీక్షల అనంతరం ఎంపిక ఉంటుందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మార్చి 4 నుంచి 6 వరకు ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9059175379లో సంప్రదించాలని సూచించారు.

## 4న జడ్పీ సర్వ సభ్య సమావేశం

పెద్దపల్లి , ఫిబ్రవరి27: వచ్చే నెల 4న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో కే నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం ఎన్టీపీసీ మిలీనియం హాల్ నందు నిర్వహించు జెడ్పీ సర్వసభ్య సమావేశానికి సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి అన్నీ శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

## కోరుకంటి చందర్‌కు పరామర్శ

గోదావరిఖని, ఫిబ్రవరి 27: రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. చందర్ తండ్రి మల్లయ్య మృతి చెందగా భౌతికకాయానికి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## రామగుండం బీ థర్మల్ మరమ్మతులు పూర్తి

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 27: పెద్దపల్లి జిల్లా రామగుండంలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం ఉన్న బీ థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో నిలిచిపోయిన విద్యుదుత్పత్తిని అధికారులు మంగళవారం ఉత్పత్తి దశలోకి తెచ్చారు. బాయిలర్, మిల్స్ ఏరియాలో ట్యూబ్ లికేజీగా గుర్తించిన అధికారులు ఆదివారం ఉత్పత్తిని నిలిపి వేసి యుద్ధప్రతిపాదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు. మంగళవారం సాయంత్రం 3.38 గంటలకు మరమ్మతులు పూర్తి చేసి ప్లాంట్‌ను లైటప్ చేశారు. రాత్రి వరకు ప్లాంట్ విద్యుదుత్పత్తిలోకి రానున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ విద్యుత్ కేంద్రం 50 ఏళ్ల జీవితకాలాన్ని పూర్తి చేసుకోవడంతో తరుచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి.

## పరామర్శ

పెద్దపల్లి, ఫిబ్రవరి27: పెద్దపల్లికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఠాకూర్ రాజారాం సింగ్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయాడు. బాధిత కుటుంబాన్ని కుటుంబాన్ని టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని సానుభూతి తెలిపారు. ఆయన వెంట జడల సురేందర్, కుంభం సంతోష్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

పెద్దపల్లి, ఫిబ్రవరి27: పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ శాతకర్ణి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరమున్న 50 మందిని రేకుర్తి కంటి దవాఖానకు ప్రత్యేక బస్సులో తరలించారు. అంతకు ముందు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గుంటి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, సంపత్‌రావు, పూదరి చంద్రశేఖర్, ఆకుల స్వామి వివేక్ పటేల్, కొముటి పల్లి రాజేందర్, బీ నర్సింగ్ పాల్గొన్నారు.

## కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన

జ్యోతినగర్, ఫిబ్రవరి 27: రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ మంగళవారం ఎన్టీపీసీలోని ట్రినిటీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ యుగేంధర్, అధ్యాపకులు ఉన్నారు. అనంతరం కళాశాలలో షీటీమ్ జిల్లా బాధ్యులు ఏఎస్ఐ మల్లారెడ్డి ఆధ్వర్యం అవగాహన కల్పించారు. ఇక్కడ షీటీమ్ సభ్యురాలు ఏ స్నేహలత,అధ్యాపకులు ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, ఫిబ్రవరి27: జిల్లాలో జాతీ య ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రక టనలోతెలిపారు. వైద్యాధికారి 9, దంత వైద్యాధికారి - 1, ఎంఎల్‌హెచ్‌పీ -9, స్టాఫ్ నర్స్ -25, సైకాలజిస్ట్-1, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్ కమ్ స్పెషల్ ఎడ్యుకేటర్-1, ఆడియోలజిస్ట్ / స్పీచ్ థెరపిస్ట్- 1, ఫార్మాసిస్ట్ -2, పీసీసీఎం-1, డీఈవో కమ్ అకౌంటెంట్ -1, ఏఎన్ఎం 7, ఆప్తో మెట్రిస్ట్-1, సపోర్టింగ్ స్టాఫ్ -1 పోస్టులను కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు అప్లికేషన్ ఫీజు రూ. 300 (వికలాంగులకు, ఎస్సీ, ఎస్టీలకు మినహాయింపు) డీడీ పెద్దపల్లి డీఎంహెచ్ వో పేరున తీసి, మార్చి 2 సాయంత్రం 5గంటలలోపు కార్యాలయంలో అంద జేయాలని సూచించారు. దరఖాస్తు, విద్యార్హత, ఇతర వివరాలు జిల్లా వెబ్‌సైట్ www.peddapalli.telangana.gov. in లో ఉన్నాయని వివరించారు. జనవరి 10న జారీచేసిన ఆర్‌బీఎస్‌కే కింద డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డీఈఐసీ)లోని 12 పోస్టుల నియమాక నోటిఫికేషన్, జనవరి 25న జారీ చేసిన యూపీహెచ్‌సీ నోటిఫికేషన్‌ను కలెక్టర్ ఆదేశాల మేరకు రద్దు చేశామని వెల్లడించారు.

##